మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

జగదీశ్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సూర్యాపేట రూరల్, జనవరి 4: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్‌ను మండల బీఆర్‌ఎస్ నాయకులు శనివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉప్పు శ్రీనివాస్, ముదిరెడ్డి సంతోశ్‌రెడ్డి, కాటసాని వెంకట్‌రెడ్డి, సంకరమద్ది రమణరెడ్డి, ఈదుల యాదగిరి, ఉప్పల సైదులు, పిండిగ నాగేందర్, మెట్టు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

చంద్రకళ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

తిరుమలగిరి, జనవరి 4: మండల కేంద్రానికి చెందిన బైరబోయిన చంద్రకళ గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు, అధికారులు

సూర్యాపేట, జనవరి 4: అంధుల కోసం ప్రత్యేక లిపి కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. లూయిస్ బ్రెయిలీ రూపొందించిన లిపి అంధుల ఆశలను, ఆశయాలను తీర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు, ఎస్సీ సంక్షేమాధికారి లత, మెప్మా పీడీ రేణుక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవి

సమావేశంలో మాట్లాడుతున్న చావ రవి

సూర్యాపేట అర్బన్, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సూర్యాపేటలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. 5,8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని అమలు చేయొద్దని కోరారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇన్‌కం ట్యాక్స్ స్లాబ్ రేట్లు తగ్గించాలని, సేవింగ్స్ పరిధి పెంచాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేసి నూతన పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు. సమ్మెలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, రాష్ట్ర కార్యదర్శులు సీహెచ్.రాములు, జి.నాగమణి, వి.శాంతికుమార్, జి.శ్రీధర్, రవికుమార్, వెంకటప్ప, సూర్యాపేట, నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.సోంబాబు, అనిల్‌కుమార్, బి.శ్రీనివాసచారి, పి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సనా ఇంజినీరింగ్ కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్

కోదాడ టౌన్, జనవరి 4: కోదాడలోని సనా ఇంజినీరింగ్ కళాశాల న్యాక్ బీ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు కళాశాల చైర్మన్ ఎండీ.నజీరుద్దీన్, డైరెక్టర్ నౌమన్ వెల్లడించారు. ఈ మేరకు శనివారం కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, అధ్యాపకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాక్ నిపుణుల బృందం రెండు రోజుల పాటు కళాశాలలో విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. కళాశాలలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ సీహెచ్‌ఎస్.నాగప్రసాద్, టీపీఓ నాగేందర్, న్యాక్ కోఆర్డినేటర్లు ఎం.సురేశ్, ఎండీ.జానిపాషా, ఎన్.నాగరాజు, జ్యోతిర్మయి, రఫీయా, సుల్తానా, సమియొద్దీన్, ఎజాజ్ హస్మి పాల్గొన్నారు.

మదర్సా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోదాడ టౌన్, జనవరి 4: పట్టణ పరిధిలోని దుర్గాపురంలో గల మదీనా తుల్ ఉలూమ్ మదర్సా పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్సా ప్రారంభించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన అపూర్వ సమ్మేళనంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్సా వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రషాది, మౌలానా అహ్మద్ నద్వి, హమీద్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

'హమాలీలకు పెంచిన కూలి జీఓను విడుదల చేయాలి'

తుంగతుర్తి: మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న హమాలీలు

తుంగతుర్తి, జనవరి 4: సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలి జీఓను వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట హమాలీ యూనియన్ గోదాం అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మికులు శనివారం మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్ మాట్లాడుతూ.. పెరిగిన కూలి జీఓను విడుదల చేయడంతో పాటు కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మల్లెపాక వెంకన్న, తడకమళ్ల వీరస్వామి, లక్ష్మయ్య, అవిలయ్య, యల్లయ్య, సురేశ్, బాలకృష్ణ, బొంకూరి రమేశ్, రవి, వెంకన్న, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హమాలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో చేపట్టిన సమ్మెకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీను, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, సైదులు, మల్లయ్య, గోపి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా ప్రమాణాలతో ప్రమాదాల నివారణ

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 4: రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు, మాసోత్సవాలపై శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులతో మండల, జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. రవాణా, పోలీస్, విద్య, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో రహదారి భద్రతా కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. అజాగ్రత్త , అధిక వేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నియంత్రించేందుకు నిరంతర తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండేందుకు రంగోలి, వ్యాసరచన, డ్రామా పోటీలు నిర్వహించాలని సూచించారు. జనవరి 8న అన్ని హైస్కూళ్లు, జూనియర్ కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హెల్మెట్ తప్పక ధరించాలని తెలిపే విధంగా జనవరి 9న మోటార్ సైకిల్ ర్యాలీ, భారీ వాహన డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీఓ సురేశ్‌రెడ్డి, ఎంవీఐ జయప్రకాశ్ రెడ్డి, ఆదిత్య, డీఐఈఓ భానునాయక్, డీఈఓ అశోక్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి : డీఎస్పీ రవి

స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ రవి

పెన్‌పహాడ్, జనవరి 4: పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ రవికుమార్ శనివారం సందర్శించారు. రికార్డుల వివరాలను ఎస్ఐ గోపికృష్ణను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. గంజాయి, రేషన్ బియ్యం, గుట్కా రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలని తెలిపారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే అన్ని సమస్యలకు పరిష్కారం : సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల, జనవరి 4: చదువుతో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పరీక్షలపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన వీడాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండాచదువుకున్నట్లయితే మంచి ఫలితాలు సాధించొచ్చని తెలిపారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అవసరం మేరకే స్మార్ట్ ఫోన్లు వినియోగించాలని సూచించారు. ప్రిన్సిపాల్ సైదులు గౌడ్, అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

ఆత్మకూర్.ఎస్, జనవరి 4: ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని కాంగ్రెస్ నాయకుడు కాకి కృపాకర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏకమల్లు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు శనివారం ఆయన దుప్పట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఎంఈఓ దారాసింగ్, పూలన్, భూపతి రాములు, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి'

టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సోషల్ ఫోరం ఉపాధ్యాయులు

సూర్యాపేట అర్బన్, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు దేవరశెట్టి జనార్ధన్, శ్రవణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సాంఘిక శాస్త్రంపై మక్కువ పెంచుకోవాలని, పోటీ పరీక్షల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు రామినేని వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, కోశాధికారి బొజ్జ మేరిల, జిల్లా ఉపాధ్యక్షుడు వి.సైదులు, కార్యవర్గ సభ్యులు సీనయ్య, సంఘమిత్ర, అమర్ కుమార్, వీరారెడ్డి, జానయ్య, కర్నాటి శ్రీనివాస్, సైదులు, జ్యోతి, బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హాస్టళ్లలో విద్యార్థినులకు కరువైన రక్షణ'

సూర్యాపేట టౌన్, జనవరి 4: హాస్టళ్లలో విద్యార్థినులకు రక్షణ కరువైందని పూర్వ విద్యార్థి మిత్ర మండలి అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య అన్నారు. మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల విద్యార్థినుల హాస్టల్ వాష్‌రూంలో రహస్యంగా వీడియోలు తీసిన ఘటనను ఖండిస్తూ పూర్వ విద్యార్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని మిత్రమండలి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు నల్లపాటి అప్పారావు, షేక్ సైదులు, సట్టు వెంకన్న, గుండ్ల కొమురయ్య, వీర్లపాటి వెంకన్న, చంద్రమౌళి, శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పెన్‌పహాడ్, జనవరి 4: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి వెల్లి మట్టపల్లిరావు శనివారం కంప్యూటర్, గ్రీన్‌బోర్డులు, అల్మారాను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరెకంటి రవి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థి వెల్లి మట్టపల్లిరావు తన తల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు ఉపయోగపడేలా సామగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి : ఎంఈఓ వెంకట్‌రెడ్డి

మేళ్లచెర్వు, జనవరి 4: విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మేళ్లచెర్వు మండల వనరుల కేంద్రంలో ఎస్టీయూ(టీఎస్) క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఎస్టీయూ సంఘం నాయకులు రూప్లానాయక్, నాగేశ్వర్‌రావు, నాగార్జునరావు, వెంకట సత్యప్రసాద్, నారపరెడ్డి, శ్రీమన్నారాయణ. శ్రీనివాస్, జానకి, వాసవి, పూర్ణిమ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి : తాసీల్దార్ అమీన్‌సింగ్

విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల, జనవరి 4: పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తాసీల్దార్ అమీన్ సింగ్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన 27 మంది పదో తరగతి విద్యార్థులకు శనివారం స్టడీ చైర్స్ పంపిణీ చేసి మాట్లాడారు. పరీక్షలకు చదివేందుకు సౌకర్యంగా ఉండాలని స్టడీ చైర్స్ అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, శ్రీనివాస్, కర్ణాకర్, ఇందిర, శోభారాణి, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి

అనంతగిరి, జనవరి 4: ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరికి చెందిన రైతు బండి వెంకటనారాయణ (35) నారు కట్టలను వేసుకొని ట్రాక్టర్ ఇంజిన్‌పై పొలానికి బయలుదేరాడు. గ్రామ శివారులోకి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న మేజర్ కాల్వలోకి దూసుకెళ్లి బోల్తాపడింది.ఈ ప్రమాదంలో వెంకటనారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నాగారం, జనవరి 4: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం మండల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

నడిగూడెం, జనవరి 4: మండలంలోని చాకిరాల గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను హౌసింగ్ ఈఈ జేఎస్‌ఎన్.మూర్తి శనివారం పరిశీలించారు. యాప్‌లో వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఇన్‌ఛార్జి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల జేఏసీ మహిళా అధ్యక్షురాలిగా మాధవి

సూర్యాపేట టౌన్, జనవరి 4: తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కోతి మాధవిని నియమిస్తూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాధవిని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే.యూసుఫ్ షరీఫ్, లక్కపాక కృష్ణ, బారిఖాన్, మామిడిశెట్టి అంజయ్య, కట్ట రాజన్న, మేడబోయిన గంగయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సావిత్రీబాయి పూలే అవార్డు

తిరుమలగిరి, జనవరి 4: మండల కేంద్రానికి చెందిన మహిళా కానిస్టేబుల్ అనంతుల కృష్ణభవాని సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్నారు. సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్‌పర్సన్ మణి మంజరి చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

'పౌరులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి'

సూర్యాపేట అర్బన్, జనవరి 4: ప్రతి పౌరుడు ప్రభుత్వాలను ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు చేరవేసేందుకు ఇలాంటి సెమినార్లు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, కృష్ణారెడ్డి, రామనర్సయ్య, వీరన్న, బీవీ.రావు, రమణ, ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో ఎరువుల దుకాణంలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్, జనవరి 4: యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం హుజూర్‌నగర్‌లోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎరువుల దుకాణదారులు తప్పనిసరిగా స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఏడీఏ రవి, ఏఓ స్వర్ణ పాల్గొన్నారు.

నడిగూడెం: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నడిగూడెంలో వెదజల్లే పద్ధతిలో చేపట్టిన వరి సాగును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ సహాయక సంచాలకుడు ఎల్లయ్య, ఏఈఓ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

నేరేడుచర్ల, జనవరి 4: మండల పరిధిలోని దిర్శించర్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని దామరచర్ల ప్రణవి జిల్లాస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రణవిని అభినందించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి టెస్ట్‌లోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్, విజయకుమార్, సైదాబి, రాములు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేత

నేరేడుచర్ల, జనవరి 4: నేరేడుచర్లలోని రాజీవ్‌గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి శనివారం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. పెయింటింగ్ యూనియన్ సంఘం అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, నన్నెపంగ శ్రీను, సందీప్, ఇంజమూరి మల్లయ్య, పున్నయ్య, బండ నగేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

తుంగతుర్తి, జనవరి 4: మండల కేంద్రంలోని బాలికల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని కావ్యశ్రీ ఇటీవల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఒలింపియాడ్‌లో మొదటి బహుమతి సాధించింది జిల్లా స్థాయి ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. హెచ్‌ఎం కవిత, పీఈటీ అంబేద్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'జయ' విద్యార్థులు ..

సూర్యాపేట అర్బన్: న్యూఢిల్లీకి చెందిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల విద్యార్థులు 29 మంది ప్రతిభ చాటి రెండో లెవెల్‌కు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి'

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సూర్యాపేట టౌన్, జనవరి 4: మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలనే డిమాండ్‌తో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు , మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు చాగంటి రమణ, కార్యదర్శి శివ, ఎల్లయ్య, పాండు, వెంకన్న, ధనమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలి'

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 4: అర్హులైన పేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లక్కవరం గ్రామంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పనులు దొరకక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 100 రోజుల ఉపాధి హామీ పనులను కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులను గ్రామసభల్లో ఎంపిక చేయాలని, ప్రభుత్వం కమిటీలు ఏర్పాటు చేసి ఎంపిక చేస్తే అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకురాలికి సన్మానం

నేరేడుచర్ల, జనవరి 4: ఇటీవల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్వహించిన వంటల పోటీల్లో నేరేడుచర్ల జడ్పీహెచ్‌ఎస్ మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చందమల్ల మంగమ్మ జిల్లా ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఉపాధ్యాయులు మంగమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు సైదులు, రషీద్ ఖాన్, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, నాగమణి, భానుమతి, వెంకటరెడ్డి, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, జనవరి 4: మండలంలోని మేడారం జడ్పీహెచ్‌ఎస్ పదో తరగతి విద్యార్థులకు వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శనివారం అల్పాహారాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు మూడు నెలల పాటు అల్పాహారాన్ని అందించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, నటరాజ్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గరిడేపల్లి సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు రిజర్వ్ చేయాలి'

గరిడేపల్లి, జనవరి 4: గరిడేపల్లి సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు రిజర్వ్ చేయాలని కోరుతూ జైభీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిటీ మండలాధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. ఈ మేరకు శనివారం కమిటీ నాయకులతో కలిసి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గరిడేపల్లిలో షెడ్యూల్ కులానికి చెందిన ఓట్లు 650కి పైగా ఉన్నాయని, కావునా ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బరిగల విజయ్‌కుమార్, రెవూరి సాయికిరణ్, ఆలంపల్లి శేఖర్, మాచర్ల వెంకటేశ్వర్లు, పిట్ట నాగరాజు, నాగార్జున, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి'

నేరేడుచర్ల, జనవరి 4: ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. శనివారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నారని, ప్రతి నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని అన్నారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే భూమి పంపిణీ చేయాలని కోరారు. నాయకులు అల్వాల శ్రీధర్, చలసాని అప్పారావు, బుడిగ ధనుంజయ, విలోచనారాణి పాల్గొన్నారు.